ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.01.2025 సమయం. 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని గ్రామీణ ప్రాంతాలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూ గ్రామ ప్రజలకు గౌరవంతో కూడిన జీవితాన్ని అందించడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఒక రసాయన పరిశ్రమలో పేలుడు ప్రమాదంలో కార్మికుడు మృతి చెందంగా, 8 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి.

3. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సాయంత్రం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతుంది.

4. డిజిటల్ విభాగంలో తెలుగుభాషను క్రోడీకరించి భావితరాలకు అందించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు.

**PM**

గ్రామీణ ప్రాంతాలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూ గ్రామ ప్రజలకు గౌరవంతో కూడిన జీవితాన్ని అందించడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఢిల్లీలో ఈ ఉదయం 'గ్రామీణ భారత మహోత్సవాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన భారత్ 2047 కోసం సమ్మిళిత గ్రామీణ భారతదేశాన్ని సృష్టించడమే ఈ పండుగ ఉద్దేశం అని చెప్పారు. గ్రామాలను అవకాశాలకు , అభివృద్ధికి చైతన్యవంతమైన కేంద్రాలుగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాలను పట్టించుకోకపోవడం వల్ల

వలసలు అధికమై పేదరికం పెరిగిందని పేర్కొన్నారు. గ్రామాలకు , పట్టణాలకు మధ్య అంతరాలు పెరుగుతూనే ఉన్నాయని, దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయన్నారు.

NSD

**YADADRI EXPLOSION**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ఒక రసాయన పరిశ్రమలో ఈ ఉదయం రియాక్షన్ పేలి ఒక కార్మికుడు మృతి చెందగా, 8 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పరిస్థితి విషమంగా ఉన్న మరో కార్మికుడిని హైదరాబాద్ లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం వారిని సమీప ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. స్తానిక ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘటన స్థలాన్ని స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు.

PTC, Yadadri

**CM CABINET**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతుంది. రైతు భరోసా విధివిధానాలు , అర్హతలను ఖరారు చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డుల మంజూరు , పేదలకు సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సమాచారం.

DESK

**<u>హైమస్ డార్ఫ్ వర్ధంతి ఏర్పాట్లు</u>**

ఈ నెల పదకొండున అధికారికంగా నిర్వహించనున్న హైమన్ డార్ఫ్ వర్ధంతి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రితో పాటు , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ ఈ రోజు పర్యవేక్షించారు. ఆంగ్లేయుల కాలంలో ఆసిఫాబాద్ జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని ఆదివాసీల అభివృద్ధి కోసం హైమన్ డార్ఫ్, జెట్టి ఎలిజిబెత్ దంపతులు చేసిన కృషికి గుర్తుగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో వారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. అక్కడే వర్ధంతిని నిర్వహిస్తున్నారు.

పీటీసీ, ఆసీఫాబాద్

**<u>ఉత్తమ మహిళ రైతు</u>**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పోలగోని వెంకటమ్మ జిల్లా స్థాయి ఉత్తమ మహిళ రైతు పురస్కారానికి ఎంపికయ్యారు. నిన్న సాయంత్రం హైద్రాబాద్ లో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. వెంకటమ్మ ముప్పయి ఏళ్ళుగా ఉరుమడ్ల తనకున్న పదమూడు ఎకరాలలో కూరగాయాలు , వరి, పత్తితో పాటు పలు రకాల పండ్ల పంటలను సాగు చేస్తు ఉత్తమ మహిళ రైతుగా ఎంపికయ్యారు.

పీటీసీ, నల్లగొండ

**TGPSC**

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్ వైజర్ గ్రేడ్ 1 పోస్టుల భర్తీకి ఈనెల 6,7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష.. CBRT నిర్వహిస్తామని TGPSC కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. హాల్ టికెట్లను TGPSC వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

PN

**SIRICILLA**

నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చని, యోగ ఒక అలవాటుగా మార్చుకోవాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం యోగా శిక్షణా కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ... ఎప్పుడూ విధినిర్వహణలో ఉండే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక , వ్యాయామం,యోగ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.

పీటీసీ, సిరిసిల్లా

**KISHAN REDDY**

మాతృ భాషను ఉపయోగంచడం ద్వారానే పరిరక్షించగలమని , డిజిటల్ విభాగంలో తెలుగుభాషను క్రోడీకరించి భావితరాలకు అందించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటి హెచ్ఐసీసీలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిజిటల్ రంగంలో తెలుగుభాష అభివృద్ధి , సంరక్షణకు దోహదం చేయాలని సూచించారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని , కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కేవలం తెలుగును ముద్రించి, దాని గురించి సోషల్ మీడియాలో పెట్టడం వల్ల భాషను పరిరక్షించలేమని, పిల్లలతో రోజు బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.
MSM

**MLC VOTERS**

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ శాసనమండలి ఉపాధ్యాయ నియోజవర్గానికి సంబంధించి మొత్తం 24వేల 905 మంది ఓటర్లతో కూడిన తుది జాబితాను నల్లగొండ జిల్లా కలెక్టర్ , రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి విడుదల చేశారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికల సమయంలో 20

వేల 888 మంది ఓటర్లు ఉండగా... ఈసారి కొత్తగా 4 వేల 17 మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు. కాగా , వచ్చే నెలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్నాయి.

పీటీసీ, నల్లగొండ

**BHADRACHALAM**

భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇవాళ ఐదో రోజు వామన అవతారంలో సీతారాములు దర్శనమిస్తున్నారు. 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

PTC, Badradri

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. రాబోయే 5 రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2°C నుండి 4°C పడిపోతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడటంతో పాటు శీతల గాలులు వీస్తాయని చెప్తూ ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , గడిచిన 24 గంటల్లో సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆసీఫాబాద్ జిల్లా సిర్పూర్ Uలో 6.1, ఆదిలాబాద్ జిల్లాలో 6.2 డిగ్రీలు, ఆసిఫాబాద్ గిన్నెదరిలో 6.2, సంగారెడ్డి న్యాల్‌కల్ లో 6.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో అతి తక్కువగా బీహెచ్‌ఈఎల్ ప్రాంతంలో 8.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

PN & PTC, ASIFABAD

**INDIGO PLANE**

ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అత్యవసరంగా శంషాబాద్ విమానాశ్రయంలో దిగింది. పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరడంతో , ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సురక్షితంగా కిందకు దిగింది. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

PTC, RANGAREDDY

**EPFO**

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ( EPFO) కేంద్రీకృత పెన్షన్ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో పని చేస్తోంది. 122 EPFO ప్రాంతీయ కార్యాలయాలకు సంబంధించి 2024 డిసెంబరు నాటికి మొత్తం 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు వెయ్యి 570 కోట్ల రూపాయల విలువైన పెన్షన్ పంపిణీ చేసింది.

NSD

**నుమాయిష్**

నాంపల్లిలో నుమాయిష్ ఎగ్జిబిషన్ ప్రారంభం కావడంతో వచ్చే నెల 15 వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎగ్జిబిషన్‌కు వచ్చేవారు ఆర్టీసీ, మెట్రో రైలు సర్వీస్‌లను వాడుకోవాలని , రాత్రి 11.30 గంటల వరకు , వారంతం, సెలవు రోజుల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

PN

**సీతక్క**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి. అనసూయా సీతక్క ఈరోజు రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఫరూక్‌నగర్ మండలం మధురాపురంలో అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఇందులో 8 కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న రోడ్డు పనులతో పాటు , కమ్యూనిటీ హాల్, మహిళా సమాఖ్య భవనాలను మంత్రి ప్రారంభించారు.

డెస్క్

**WORLD BRAILLE DAY- BLIND FED**:

ఈరోజు ప్రపంచ బ్రయిలీ దినోత్సవం సందర్భంగా దృష్టి లోపం కలవారి జాతీయ సమాఖ్య న్యూ ఢిల్లీ లో ఒక కార్యక్రమం నిర్వహించింది. ప్రతి ఏడాది జనవరి 4 వ తేదీన Braille లిపిని కనిపెట్టిన Louis Brailleకి నివాళిగా ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా జాతీయ సంఖ్య ప్రధాన కార్యదర్శి S K Rungta మాట్లాడుతూ... అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బ్రెయిలీ వినియోగం పెరిగిందని చెప్పారు.

NSD